నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

సోమవారం 2 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 2, 2023
NIRMAL
పేజీలు : 12
PAGES



మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, వేదికపై ప్రభుత్వ విప్ బాల్క సుమన్, పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్‌నేతకాని, ఎమ్మెల్యేలు దివాకర్‌రావు, చిన్నయ్య, ఎమ్మెల్సీ దండె విఠల్

# అరవై ఏండ్లలో చేయని అభివృద్ధిని.. ఐదేండ్లలో చేసినం

## బాల్క సుమన్ మంత్రి అయితే మరింత ప్రగతి : కేటీఆర్



మందమర్రిలో నిర్వహించిన రోడ్ షోలో మాట్లాడుతున్న ఐటీ, పరిశ్రమల శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు



మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌లోని ఠాగూర్ స్టేడియంలో నిర్వహించిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేషజనవాహిని



మందమర్రి మండలం శంకర్‌పల్లిలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఐటీ, పరిశ్రమల శాఖ మాత్యులు కల్వకుంట్ల తారకరామారావు, ప్రభుత్వ విప్ బాల్క సుమన్,

- సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌కు పోటీగా చెన్నూర్
- మందమర్రి మున్సిపాలిటీలో ఎన్నికలు పెట్టుకుందాం
- త్వరలోనే చెన్నూర్ రెవెన్యూ డివిజన్‌పై శుభవార్త చెప్తాం
- పారుపల్లి, అస్నాద్‌లను మండలాలుగా చేసుకుందాం
- రామకృష్ణాపూర్‌లో అర్హులందరికీ సింగరేణి పట్టాలిస్తాం
- చెన్నూర్ ఎత్తిపోతల పథకం పూర్తి చేసి నీళ్లిస్తాం..
- ఆయిల్ పామ్ ఫ్యాక్టరీతో రైతులకు లాభం
- విప్ బాల్క సుమన్, ఎంపీ వెంకటేశ్ నేతకానీని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం..
- రాష్ట్ర మున్సిపల్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్
- మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో పర్యటన
- రూ.313 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- రూ.500 కోట్ల ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి భూమిపూజ
- రోడ్ షో, బహిరంగ సభకు తరలివచ్చిన అశేషజనవాహిని
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, జడ్పీ చైర్‌పర్సన్, కలెక్టర్

**“తెలంగాణ రాక ముందు** ఎట్లున్న చెన్నూర్ నియోజకవర్గం.. ఇప్పుడు ఎట్లున్నదో ఒకసారి ఆలోచించాలి. 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని.. కేవలం ఐదేళ్లలో చేసి చూపినం. విప్ బాల్క సుమన్ చెన్నూర్‌ను సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌కు పోటీగా నిలుపుతున్నారు. ఇలాంటి దమ్మున్న నాయకుడిని మళ్లీ భారీ మెజార్టీతో గెలిపిస్తే నిధులు వరదలా పారుకుంటూ వస్తాయి. కేసీఆర్ దయతలచి ఆయనను మంత్రిని చేస్తే ప్రగతి పరుగులు పెడుతున్నది. రామకృష్ణాపూర్‌లో 4 వేల మందికి పట్టాలు ఇచ్చాం. ఇక 400 మందికి ఇచ్చుడు పెద్ద కష్టమేమీ కాదు. సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి ఇప్పిస్తా. రూ.1,658 కోట్లతో చెన్నూర్ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి.. ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాం. ఈ బాధ్యత మాదే. తెలంగాణలో 20 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగును ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో భాగంగానే మందమర్రిలో రూ. 500 కోట్లతో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నాం.” అని రాష్ట్ర మున్సిపల్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఆదివారం మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో పర్యటించిన ఆయన, పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయా చోట్ల నిర్వహించిన రోడ్‌షో, బహిరంగ సభలో ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో కలిసి ప్రసంగించారు. - మంచిర్యాల, అక్టోబర్ 1(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

..మధ్యపేజీలో



క్యాతనపల్లి మున్సిపాలిటీలో కేసీఆర్ ఎకో అర్బన్ పార్కు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కేటీఆర్